**జరిగిన కథ :** ఉజ్జయినిలో నివసించే మదనాంకుడికి ఒకనాడు విద్యాధర కన్య రాగవతి కనిపించింది. ఆమెను మోహించి ఇల్లు విడిచి హిమాలయాలకు ప్రయాణమయ్యాడు మదనాంకుడు. దారిలో అనేక గండాలు గడిచాయి. ఒకచోట శ్మశానంలో యక్షిణిని స్వాధీనం చేసుకుని, ఆమె సాయంతో విద్యాధర లోకానికి ప్రయాణమయ్యాడు. కానీ, దారిమధ్యలోనే తెల్లవారడంతో యక్షిణి అతణ్ని ఒకచోట దింపింది.



కాశీ మజిలీ కథలు 96

అనుసృజన:
**నేతి సూర్యనారాయణ శర్మ**

# కోతిగా మారిన మానవుడు

హిమాలయాల వద్ద యక్షిణి తనను వదిలి వెళ్లిన తరువాత మదనాంకుడు కాలకృత్యాలు తీర్చుకోవడానికి తగిన ప్రదేశాన్ని వెతకసాగాడు. అక్కడొక సరస్సు కనిపిస్తే వెళ్లి, నీరు చేతిలోకి తీసుకోబోయాడు. కానీ, ఆ నీరు విష తుల్యంగా కనిపించింది. అనుమానంతో ఆ సరస్సును విడిచిపెట్టి మరికొంచెం ముందుకు వెళ్లాడు.

ఒకచోట భూమిలో పద్మరాగ మణుల్లా ఎర్రని కాంతులు విరజిమ్ముతూ రెండు గుండ్రని గోళాలు కంట బడ్డాయి. వాటిని చూసి ఆశ్చర్యపడుతూ చుట్టూ ఉన్న మట్టిని తొలగించాడు. ఆశ్చర్యకరంగా ఆ గోతిలో ఒక వానరం బయటపడింది. దాని కనుగుడ్లే అలా ఎర్రగా కనిపించాయి. కోతిని బయటికి తీసి రక్షించి, తనదారిన తాను పోబోయాడు మదనాంకుడు.

అంతలో ఆ కోతి మానవభాషలో..

''మహాత్మా! నువ్వెవరో దైవంలా వచ్చావు. నేను కోతిని కాదు.. మానవుణ్నే! నా దురదృష్టం కొద్దీ ఇలా మారాను. నువ్వు రావడం మరో పదిరోజులు ఆలస్యమైతే చచ్చిపోయేవాణ్ని. నువ్వు ఆ చెరువులో నీళ్లు తాగబోవడం చూశాను. వాటిని తాగకపోవడం మంచిదైంది. పద.. కాసిని నీళ్లు తాగి, పళ్లు ఫలాలు తిందాం'' అంటూ అతణ్ని అక్కడికి దగ్గరిలోని మరో చెరువు వద్దకు తీసుకుపోయింది. కొద్దిగా సేదతీరిన తరువాత..

''ఇంతకూ ఎవరు నువ్వు? ఎందుకిలా మర్కట రూపం పొందావు?'' అని ప్రశ్నించాడు మదనాంకుడు.

''మిత్రమా! నాపేరు చంద్రస్వామి. మాది కాశీనగరం. తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కొడుకుని. నన్ను మావాళ్లు గారాబంగా పెంచారు. గారం ఎక్కువై నాకు చదువు అబ్బలేదు. ఆటపాటలకు మరిగాను. ఇంతలో నాలో యవ్వన వికారాలు ప్రవేశించాయి. ఒకనాడు తలకు కుచ్చుపాగా చుట్టి, చేతిలో బెత్తం పట్టుకుని నగర వీధులలో సంచరిస్తుంటే.. శ్రీగర్భుడనే వర్తకుని కూతురు, ప్రియంవద అనే సుందరి నన్ను చూసింది. నాపై మరులు గొన్నది. కానీ, అప్పటికే ఆమె మధురాపురానికి కోడలు. అయితే అప్పటివరకు అత్తవారింటి మొహం చూసి ఎరగదు. శ్రీగర్భునికి లేకలేక కలిగినందువల్ల కూతురిమీద ప్రేమకొద్దీ ఆమె యుక్తవయసుకు వచ్చినా కాపురానికి పంపకుండా కొంతకాలం పుట్టింట్లోనే ఉంచుకున్నాడు. ఈలోపుగా ఆమెకు నాపై మోహం పుట్టింది. ఆమె తన దూతికను నా దగ్గరికి పంపింది. అది మాయోపాయంతో మమ్మల్ని కలిపింది. ఎవరికీ తెలియకుండా తరచుగా మేమిద్దరం కలుసుకోసాగాం. మా ప్రణయం లోకం మెచ్చదగింది కాకపోయినా, మేం లెక్కచేయలేదు. ఈ లోకంలో ఏ శక్తీ మమ్మల్ని విడదీయలేదని ప్రణయవేళ బాసలు చేసుకునేవాళ్లం.

ప్రియంవద భర్త కోటీశ్వరుడు. ఒకనాడు మామ గారింటికి వచ్చి, తన భార్యను తనతో పంపమని గొడవ చేశాడు.

'పదిరోజుల్లో పంపుతాను. అప్పటివరకు నువ్వు కూడా ఇక్కడే ఉండు' అని శ్రీగర్భుడు కోరడంతో అంగీకరించాడు.

ప్రియంవద గుండెల్లో రాయిపడింది. మామధ్య రాయబారం నడిపే దూతికను ఆశ్రయించింది. ఆమె బాగా ఆలోచించి ఒక పథకం వేసింది. ఒక తాంత్రికయోగిని వద్దనుంచి రెండు మూలికలు తీసుకువచ్చింది.

'ఈ మూలికను శిరస్సున తాకిస్తే మనిషి కోతిగా మారిపోతాడు. రెండో మూలిక తాకిస్తే మళ్లీ మామూలు మనిషి అవుతాడు. దీని సాయంతో చంద్రస్వామిని